నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 26 మార్చి 2025 పేజీలు 8










రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన సమావేశంలో జిల్లా మంత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌లు, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డుడీలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తృతీయ క్యాన్సర్ కేంద్రం స్థాపనకు చర్యలు తీసుకోవాలి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తృతీయ క్యాన్సర్ కేంద్రాన్ని స్థాపనకు తీసు కుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. పార్లమెంటులో రూలు - 377 క్రింద ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. క్యాన్సర్ రోగ నిరూపణ మెరుగుదల, జీవన నాణ్యత పెంపుదలకు అత్యాధునిక సౌకార్యాలు, చికిత్సలు అందించే తృతీయ క్యాన్సర్ కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లేకపోవ డంతో క్యాన్సర్ జబ్బుతో దురదృష్టవశాత్తు చాలా మంది ఖరీదైన వైద్యం పొందలేక బాధపడుతున్నారు. రాష్ట్రంలో ఈ వ్యాధి పెరుగుదల అరికట్టుటకు



ప్రభుత్వ వైద్యశాలల ద్వారా త్వరితగతిన రోగనిర్ధారణ చేసి ఉచిత నివారణ సేవలు అందించు టకు ఎన్‌డిఏ కూటమి క్రియాశీల కంగా పనిచేస్తుందని తెలిపారు. క్యాన్సర్ రోగ నివారణ ఒక్కటే సరిపోదని, చికిత్సకు మౌలిక సదుపాయాలు కూడా చాలా ముఖ్యమని, దీనికి తృతీయ కాన్సర్ కేంద్రాలు కీలకమని, దేశంలోని అధిక క్యాన్సర్ రోగులు ఉన్న పది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని, ఈ రాష్ట్రంలో తృతీయ క్యాన్సర్ కేంద్రం లేకపోవుటచే రోగులకు సమగ్ర సంరక్షణ అందించు టకు ఆరోగ్య సంరక్షణ ప్రదాతల సామర్థ్యాన్ని అడ్డు కుంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ కాన్సర్ కేంద్రాన్ని స్థాపిస్తే క్యాన్సర్ రోగులకు ప్రత్యేక చికిత్సలు నైపు ణ్యంతో అందించబడి వారు మెరుగైన జీవన నాణ్యత పొందు టకు ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ కాన్సర్ కేంద్రాన్ని స్థాపించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.

# ప్రైవేట్ భూములేవీ 22ఏలో ఉండకూడదు

- భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- పేదలకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు
- భూ సమస్యల పరిష్కారానికి జిల్లాకొక రియల్ ఎస్టేట్ కమిటీ
- జిల్లాల్లో రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు
- రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడద న్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పని చేయాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. సచివాల యంలో మంగళవారం ప్రారంభమైన తృతీయ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో వ్యవహార మని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. పేద ప్రజలకు మంచి చేయాలని లక్ష్యం తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తలుగా జిల్లా కలెక్టర్లు వ్యవహరించి క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. సామాన్య పేదలకు ఎటువంటి నష్టం కలగకడా, భూ వివాదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం

మిగతా 3లో


6 లో...

## పాఠశాల అభివృద్ధిపై పట్టు విడువని నరేంద్రవర్మ

# జిల్లాలో రూ.176 కోట్లతో 1359 సిసి రోడ్లు

## మూగజీవాల కోసం 1475 నీటి తొట్టెలు నిర్మాణం - డ్వామా పిడి జి.జోసఫ్‌కుమార్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మూగ జీవాల సంరక్షణ అర్థం వేసవిలో నీటి దాహార్తి తీర్చడం కోసం ప్రభుత్వం పొలాలకు అందుబాటులో నీటి తొట్టెలు నీటి కుంటల నిర్మాణాలు చేపట్టాలని మార్గదర్శకాలు ఇవ్వడం జరిగిందని డ్రామా పీడీ జి.జోసెఫ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మం డల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్ఆర్ ఈజీఎస్ సామాజిక తనిఖీ ఆడిట్లో భాగంగా నిర్వహించడానికి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి విలేకరులతో మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో పంచ ప్రాధాన్యాలపై దృష్టి సాధించాలని



ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. మూగ జీవాల కోసం నీటి తొట్టెలు నీటి కుంటల నిర్మాణం, ఫీల్డ్ ఫీడర్ ఛానల్, ఇరిగేషన్ ట్యాంకుల పూడిక తీత, కూలీలకు రోజువారి సరాసరి వేతనం 300లు ఉండే విధంగా చేయాల న్నారు. ఇళ్లలో 176 కోట్లతో 1359 సిసి రోడ్లు మంజూరు చేయగా సుమారు 1180 రోడ్లు పూర్తి చేయడం జరిగింద న్నారు. 280 కిలోమీటర్ల మీద పనులు జరగవలసి ఉండగా 251 కిలోమీటర్ పనులు పూర్తి చేశామ న్నారు. వేసవిలో నీటి దాహార్తి నుండి తప్పించుకోవడం కోసం మూగ జీవాలకు 1475 నీటి తొట్టెలు 9500 నీటి కుంటలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం

మిగతా 3లో



## విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆహారంలో పండ్లు, కూరగాయలను తీసుకోవడం వలన శరీరంలో సమతుల్యం పాటించబడుతుందని, తద్వారా ఆరోగ్య సమస్యలు సంభవించవని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో గోపాపురం ప్రాంత రైతులకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఎస్సీ సబ్ ప్లాన్ 2024-25 లో భాగంగా నిర్వహించబడిన విలువ ఆధారిత ఉత్పత్తుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తాజా పండ్లు కూరగాయలను విని యోగించడంలోని లాభాలను రైతులకు వివరిం చారు. ఉద్యానవన విభాగాధిపతి డా.వి. శ్రీలత విలు వ ఆధారిత పదార్థాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విభాగ సహ అధ్యాపకురాలు డా.యన్. రత్నకుమారి చిరుధాన్యాలతో లడ్డు, సుగంధపాల తయారీ విధానాన్ని చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో డా.కె.సుశీల, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు గొడుగులు వితరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సోమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో భావపురి దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు గొగన ఆదిశేషు ఆధ్వర్యంలో వికలాంగులకు ఎండ తీవ్రత తగ్గించుటకు గొడుగులను అందించారు సామాజిక సేవకురాలు బండ్రెడ్డి రజని. ఈ సందర్భంగా గొగన కు నూతన వస్త్రాలు బహుకరించారు. దివ్యాంగుల సభ్యులను శాలువాతో సత్కరించి వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు రజని.

## గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం



బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల రైల్వే స్టేషన్ అప్పికట్ల రైల్వే స్టేషన్ మధ్య చిల్లర గొల్ల పాలెం ప్రాంతంలో రైలు పట్టాల పక్కన గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం. చిల్లర గొల్ల పాలెం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు పోలీసులు. వారికి మృతుడి వద్ద ఆధారాలు లభ్యం కాలేదు. కావున ఈ ప్రకటన ద్వారా ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే బాపట్ల రైల్వే స్టేషన్ లో గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ నందు సంప్రదించమని కోరారు రైల్వే ఎస్సై ఎల్ సరస్వతి. మృతుడి వయసు 30-35 ఉండవచ్చునని రైల్లో నుండి జారీ పడినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. బాపట్ల ఏరియా వైద్యశాల పోస్టుమార్టం గదిలో మృతదేహాన్ని భద్రపరిచారు.

## ప్రజా సమస్యలను తీర్చాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని ప్రజా సమస్యలను తీర్చాలని సీపీఎం కొల్లూరు మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా చైతన్య యాత్రలో ఆయన మాట్లాడుతూ.. లంక భూములకు పట్టాలు ఇవ్వాలని, దళితవాడలకు స్మశాన స్థలాలు కేటాయించాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కొల్లూరు తహశీల్దార్, ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశారు.

# సేంద్రియ చిరుధాన్యాల ఉత్పత్తులపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్ : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,బాపట్ల వ్యవసాయ కళాశాలలోని జన్యుశాస్త్రం, వృక్ష ప్రజనన విభాగం ఆధ్వర్యంలో సేంద్రియ చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.చెరుకూరి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మహిళలకు చిరుధాన్యాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. టీ ప్రసున రాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. సంపత్ కుమార్ మాట్లాడుతూ చిరుధాన్యాలలో అనేక ఖనిజాలు ఉంటాయని, ఇవి ప్రస్తుత కాలానికి ఎంతైనా అవస రమని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జన్యు శాస్త్ర విభాగం ప్రొఫెసర్, హెడ్ డా.లాల్ అహ్మద్ చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, వాటి వలన కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను గురించి తెలియజేశారు. వ్యవసాయ శాస్త్ర ప్రొఫెసర్ డా. కే.శ్రీనివాసులు నీటి కొరత ఉన్న ప్రాంతాలలో చిరుధాన్యాల సాగు అనుకూలం అని వివిధ కలుపు నివారణ చర్యలను గురించి వివరించారు. విస్తరణ విభాగం ప్రొఫెసర్ , హెడ్ డా.ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారికి ఈ చిరుధాన్యాలు బాగా ఉపయోగకరం అని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డా.జి.వినయ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.పి.తుషార అసోసియేట్ ప్రొఫెసర్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం: శివప్రసాద్



రేపల్లె మేజర్ న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4,17,753 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంబం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టు కొంటూ అనారోగ్యానికి గురైన కుటుంబాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, జనసేన నాయకులు మత్తి భాస్కర్ రావు, కృష్ణ పశ్చిమ డెల్టా చైర్మన్ అంతాని మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య తప్పనిసరి



అద్దంకి, మేజర్‌న్యూస్: రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు,జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మండలం లో 9345 మంది పి.యం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని ఇప్పటి వరకు 7200 మంది మాత్రమే ప్రత్యేక గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. మిగిలిన రైతులు కూడా ఈ నెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, లేకపోతే పి. యం కిసాన్ లబ్ధి చేకూరదని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర కు శనగలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మద్దతు ధర క్వింటాల్ కి 5650/- గా నిర్ణయించినట్లు తెలిపారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు వీర శంకర్, ఆజాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్లమ్మ దేవాలయంలో 12 గంటల నామపారాయణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రో లు మండలం వెల్లటూరు గ్రామ ఇలవేలుపు శ్రీశ్రీశ్రీ కట్లమ్మతల్లి అమ్మవారి సన్నిధిలో బహుళ ఏకాదశి రోజున గత మూడు సంవత్సరాలుగా చేయుచున్న హరే రామ హరే కృష్ణ నామ పారాయణ 35వ పర్యాయం మంగళవారం నిర్వహిం చారు. వెల్లటూరు పరిసర గ్రామ భజన బృందాలు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నామ పారాయణలో పాల్గొన్నారు.శ్రీకట్లమ్మ తల్లి దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో నంకర శ్రీనివాసరావు-శ్రీలక్ష్మీ దంపతులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు అన్నప్రసాధన వితరణ నిర్వహించారు. మే నెలలో వైశాఖ చతుర్దశి మరియు పౌర్ణమి రోజున అమ్మవారి తిరునాళ్లకు జరుగుతాయని ఈ సందర్భంగా భక్తులకు దేవస్థాన ప్రధాన అర్చకులు క్రోవి రామకృష్ణ తెలియజేశారు.

# వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు కనిపించకుండా చర్యలు తీసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్ : మద్యం షాపుల లైసెన్సుదారులు తప్పనిసరిగా ఎ4 షాపు నియమాలు పాటించాలని, షాపు బయట, పరిసర ప్రాంతాల్లో వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు కనిపించకుండా చర్యలు తీసికుంటూ సమయపాలన పాటించాలని జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ అందుకు భిన్నంగా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తీసికొంటామని హెచ్చరించారు. స్టేషన్‌లోని రికార్డులను, జనిఆర్ కేసులు, ఎన్‌డిపిఎల్, ఎన్‌డిపిఎస్, డిపిఎల్ కేసులతోపాటు పెండింగ్ కేసులను పరిశీలించి తగు సూచనలు ఆయన చేశారు. 4వ విడత చలానా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న నవోదయం 2.0, బైండోవర్ కేసులను అడిగితెలుసుకున్నారు. షాపుకు వచ్చిన కస్టమర్లచేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించాలంటూ గత నెలలో జరిగిన మద్యం అమ్మకాలు, నిల్వలపై ఆయన ఆరా తీశారు. కార్యక్రమంలో సిఐ మార్తూరి శ్రీరామ్‌ప్రసాద్, లైసెన్సుదారులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషక విలువ కలిగిన ఆహారం అందించాలని జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారి కావ్య పేర్కొన్నారు. మంగళవారం జరుగుమల్లిలో స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో రెండవ రోజు అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భారంపై శిక్షణా కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్లు ఎల్.విజయ, పి.భారతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ శిక్షణ కార్యక్రమం టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తలు తమ చిన్ననాటి బాల్యంలో ఎలా ఉండేది ఎలా అంగన్వాడి కేంద్రాలను వెళ్ళేది అప్పుడు కేంద్రంలో ఏ విధంగా ఆటలు ఆడేది ఇవన్నీ ఒకసారి గుర్తుచుకోవాలని యాప్ ద్వారా శిక్షణలో అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంకు వైద్యాధికారి కావ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషక విలువ కలిగిన ఆహారం అందిస్తే పిల్లలకు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి

కనిగిరి, మేజర్‌న్యూస్: మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన శివ శంకర్ రెడ్డి పట్టణంలోని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న 13 ఏళ్ళ మైనర్ బాలికపై ఈ నెల 23న రాత్రి 7 గంటల సమయంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి తల్లి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసును కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ దర్యాప్తు చేస్తున్నారు.

## కృపానంద మృతి సిపిఎంకు తీరని లోటు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిషత్ మాజి అధ్యక్షుడు,సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ అమర్లలూరు కృపానందం (85) మంగళవారం మృతి చెందారు. అనారోగ్య కారణాలతో కొంతకాలంగా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు.కృపానందం మృతదేహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమోహన్, పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసిన అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం నియోజకవర్గ నాయకులతో కలిసి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. అన్నా రాంబాబుతో పాటు మార్కాపురం మండలంలోని ఎంపిటిసీలు, మార్కాపురం జెడ్పిటిసి నారు బాపన్ రెడ్డి , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 29న శ్రీకృష్ణదేవరాయ 'విశ్వావసు నామ ఉగాది' వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవ రాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో 29వ తేదీన జరుగనున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది మహోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర కార్పోరేషన్ మేయర్ గంగాడ సుజాత తన కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తెలుగువారికి అత్యంత ప్రధానమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకొని ప్రతి సంవత్సరం ప్రముఖ సాహితీ వేత్తలకు శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక పురస్కా రాన్ని అందించటం, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహితీ సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్థానిక కాపు కళ్యాణ మండపంలో 29వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి పంచాంగ శ్రవణంతో శ్రీ విశ్వావసునామ ఉగాది కవితా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గుర్నాథరావు, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రముఖ ఇ.యన్.టి వైద్యు లు నారపుశెట్టి శ్రీనివాసరావు, మునిసిపల్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య ,వివిధ సంస్థల ప్రతినిధులు అనుమల మహేంద్ర కుమార్, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితులకు జైలుశిక్ష

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆర్టీవో అధికారులమంటూ బెదిరించి, లారీ డ్రైవర్, క్లీనర్‌పై దాడి చేసి రూ.25 వేల నగదు లాక్కుని పరారైన ఇద్దరు నిందితులకు ఒక ఏడాది జైలు శిక్ష రూ. పదివేల అపరాధ రుసుం విధిస్తూ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీసీత మంగళవారం తీర్పునిచ్చారు. 2015 జనవరి 18 వేకువజామున నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై చక్రాయ పాలెం వద్ద చోటు చేసుకున్న ఈ సంఘటనపై సిఐ ఏ.సుబ్బరాజు సమాచారం మేరకు నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన లారీడ్రైవర్ గోవిందస్వామి సురేష్ మధ్యప్రదేశ్ నుంచి చెన్నైకు మార్బుల్ తరలిస్తు అద్దంకి చక్రాయపాలెం వద్దకు అర్ధరాత్రి 3.15 గంటల సమయంలో లారీ చేరుకుంది. అడ్డుగా వాహనాన్ని నిలిపిన హైదరాబాద్ నివాసముంటున్న అజిత్‌కుమార్ సింగ్, నల్గొండ కేతపల్లికి చెందిన డి.కరుణాకర్ తాము తనిఖీ అధికారులమంటూ బెదిరించి దాడి చేసి రూ.25వేల నగదు తీసుకుని పరారయ్యారు. అప్పటి సీఐ, ఎస్ఐలు బేతపూడి ప్రసాద్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు దర్యాప్తు చేసి అదుపులోకి తీసుకున్నారు.




డిఎస్పీని సన్మానించిన సర్కిల్ సిబ్బంది

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణకు పోలీస్‌శాఖలో తను చేసిన అత్యుత్తమ సర్వీసులకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తన ప్రతిభకు అత్యుత్తమ సేవా పురస్కారాన్ని ప్రకటించారు. అందుకు దర్శి సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది డిఎస్పీని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో డిఎస్పీ మరెన్నో పురస్కారాలను, అవార్డు లను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి సిఐ వై.రామారావు, దర్శి, తాళ్లూరు ఎస్ఐలు యం. మురళీ, మల్లికార్జున, ఖాదర్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ భూములేవీ 22ఏలో ఉండకూడదు

**మొదటి పేజీ తరువాయి** తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ఓఆర్ చట్టాలను తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చామని చెప్పారు. దీంతో భూయజమా నులకు వారి అప్పీళ్లు త్వరగా పరిష్కారమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసు పుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని భూములను క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన రాష్ట్ర వ్యాప్తంగ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని తెలిపారు గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగిందన్నారు. రీ సర్వేపైన గ్రామ సభలలో వచ్చిన అర్జీలను 90 శాతం పరిష్కరించామన్నారు. రీ సర్వేలో రోజుకు 20 ఎకరాల్లో మాత్రమే చేస్తున్నట్లు తెలిపారు కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడంతో పాటు దానికి జియో టాకింగ్ వేస్తున్నామని తెలిపారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములపై కూడా నిర్ణయం తీసుకొని సత్వర పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించి అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# జిల్లాలో రూ.176 కోట్లతో 1359 సిసి రోడ్లు

**మొదటి పేజీ తరువాయి** చేశామన్నారు. ఇవి నిర్మించే ప్రాంతం గ్రామానికి దగ్గరగా మూగజీవాలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని దానిలో నీటి వసతి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ కల్పిస్తుందన్నారు. వీటి నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలు వహించాలన్నారు. 2,225 ఎకరాలకు ప్లాంటేషన్ 1058 మంది రైతులకు ఇచ్చేమన్నారు. 2018-19లో నిర్మించిన మినీ గోకులంలో రాజుపాలెం గ్రామంలో బిల్ చేసుకోవడం జరిగిందని దానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువు చుట్టూ మరమ్మతులు చేపట్టి చెట్లు నాటించే కార్యక్రమం ఎన్ఆర్ఈజిఎస్ కింద పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి ఏపీఎం జోత్స్న, జెఈ చంద్ర, సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బిల్లు కావాలంటే.. కమీషన్ ఇవ్వాల్సిందే!!

## కాంట్రాక్టర్ల నుంచి 3 నుండి 5 శాతం కమీషన్ వసూలు చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ అధికారులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలో పనిచేసే అధికారుల తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. గత కొంతకాలంగా డివిజన్లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లుల కోసం నిత్యం ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో డివిజన్ స్థాయిలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సుమారు 13 కోట్లు నిధులు విడుదల చేసింది. దీంతో ఎన్నో రోజుల నుండి నీటి బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద క్యూకట్టారు. దీన్ని ఆసరాగా చేసుకున్న అధికారులు, బిల్లులు చేసే సిబ్బంది కాంట్రాక్టర్లకు కొన్ని షరతులతో కూడిన డిమాండ్లు విధించారు. వాటర్ ట్యాంక్ బిల్లులు చేయాలంటే మూడు నుంచి ఐదు శాతం కమీషన్ ఇవ్వాలని హుకుం జారీ చేశారు. ఇదేమని అడిగిన కాంట్రాక్టర్లకు మీ దిక్కున్న చోట చెప్పుకోండనే సమాధానం వినిపిస్తుండడంతో ఏమి చేయలేక అధికారులు అడిగిన కమీషన్ ఇచ్చి బిల్లులు చేయించుకోవాల్సి వస్తుందని పలువురు కాంట్రాక్టర్లు బాహాటంగానే చెబుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలో పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పటికీ పట్టించుకోవాల్సిన అధికారిపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో అధికారులు తీసుకుంటున్న కమీషన్లపై ప్రత్యేక దృష్టిసారించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అల్లూరు ప్రజలకు తాగునీటి కష్టాలు

- 15 రోజుల నుండి నీటి కోసం ఎదురుచూపులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పెదవి విప్పని ప్రజా ప్రతినిధులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో గత 15 రోజుల నుండి సురక్షిత మంచినీటి పథకం ద్వారా గ్రామ ప్రజలకు చుక్కా నీరు కూడా అందడం లేదు నీటి కోసం గ్రామ ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు దాహంతో అలమటిస్తున్నారు అయినా గ్రామపంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతికి పలుమార్లు నీటి సమస్యను మొరపెట్టుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది . పేరుకే పంచాయతీ కార్యదర్శి కానీ ప్రజా సమస్యలను మాత్రం తమకి ఏమి పట్టినట్టుగా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు వేసవికి ముందే మండల పంచాయతీ అధికారులు తాగునీటి సమస్యలను తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముందస్తు చర్యలు చేపట్టాలి కానీ అధికారులు ఎలాంటి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోలేదు కార్యాలయాలకు చుట్టం చూపుగా వస్తు పోతూ ఉన్నారు మా నెల జీతం మాకు వస్తుంది అన్నట్టుగా గ్రామ ప్రజల ఎన్ని ఉంటే ఏంటి ఎటు పోతే ఏంటి అన్నట్టుగా నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారు ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్న ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు నిద్ర మొత్తు వీడి అల్లూరు గ్రామంలో ఉన్న నీటి సమస్యను తీర్చాలని అల్లూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.


# అద్దంకి పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం. 42/2024-25/ఇ1/1 తేది:25-03-2025

అద్దంకి పురపాలక సంఘము నందు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డ్ టెండర్లు మునిసిపల్ కమీషనర్ అద్దంకి వారిచే తేది. 04-04-2025 సాయంత్రము 4-00 గంటల వరకు స్వీకరించబడును మిగిలిన వివరములు కార్యాలయపు పని వేళల్లో అడిగి తెలిసికొనవచ్చును.

1) టెండరు షెడ్యూల్డ్ మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది. 03-04-2025 సాయంత్రం గం. 4.00ల వరకు
2) టెండర్ షెడ్యూల్స్ జారీ చేయు ఆఖరు తేది. 03-04-2025
3) టెండర్లు తెరుచుటకు పరిశీలించుటకు నిర్ణయించిన తేది. 04-04-2025 సమయము సా. 4.30 లకు.

షెడ్యులు

| వ. నెం. | పనిపేరు | అంచనా విలువ | షెడ్యులు ఖరీదు | ధరావత్తు సొమ్ము | పనిపూర్తి చేయవలసిన కాలము |
|---|---|---|---|---|---|
| 1. | అద్దంకి పురపాలక సంఘము నందు Andhra Pradesh urban water supply and Septage Managemen Improvement Project (APUWSSMIP) Implementation of AIIB Project నకు సంబంధించి (DPRs) Detailed project Reports తయారు చేయుటకు. 3rd Pary Consulaancy వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. | 86.05 కోట్లు | 5000/- | ----- | 1 నెల |

టు:
నోటీసు బోర్డు మరియు దిన పత్రికకు
నకలు : అన్ని ప్రభుత్వ కార్యాలయములకు ప్రకటన నిమిత్తము

సం// కమీషనరు
అద్దంకి పురపాలక సంఘము

# పేదలకు అభయహస్తం సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే వేగేశన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం వ్యాప్తంగా అర్హులైన 5 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను పిట్టలవానిపాలెం మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులైన పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ బేగం కి రూ.3,00,000/-, భవనం వారి పాలెం గ్రామానికి చెందిన ఇంటూరి నాగలక్ష్మి కి రూ.1,81,877/-, కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల సీతా మహాలక్ష్మి కి రూ.51,310/-, గోకరాజు నల్లిపాయిన వారి పాలెం గ్రామానికి చెందిన కేసన వెంకటేశ్వర్లు కి రూ.21,500/-, అల్లూరు గ్రామానికి చెందిన ముసలారెడ్డి కి రూ.15000/- బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది.సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించ కుండా...పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం.వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



## ఘనంగా ఆలయ వార్షికోత్సవం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం ఆర్టీసీ పాత బస్టాండు ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ 54వ వార్షికోత్సవము అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో స్వామి వారికి ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల సహాయ సహకారాలతో జరిగినది సాయంత్రం 6:30 గంటలకు స్వామివారి శాంతి కళ్యాణం పుంజులో ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు ఆలయ కమిటీ వారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు అయ్యారు.

## ఎస్టీ కమిషనర్ జిల్లా పర్యటన జయప్రదం చేయండి: దేవరకొండ రాము



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషనర్ , చైర్మన్ డా. డి.వి.జి. శంకరరావు ఈనెల 27న బాపట్ల జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రం బాపట్లలో జిల్లా గిరిజన సంక్షేమ సంఘం నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహిం ఓచనున్నారు. ఈ సమావేశంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను, గిరిజనుల ఆస్తుల సంరక్షణకు, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే పరిష్కరించనున్నారు కావున బాపట్ల జిల్లాలో ఉన్న 25 మండలాల నుండి గిరిజనులు వారి వారి సమస్యలను లిఖితపూర్వకంగా అర్జీ రూపంలో కమిషనర్ కు అందించాలని,ఆయన పర్యటనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు జాతీయ గిరిజన నాయకుడు దేవరకొండ రాము.

## మెగా డీఎస్సీ పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం




ఒంగోలు, మేజర్‌న్యూస్: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు అంటే రోజు రేపు అని డీఎస్సీ అభ్యర్థులను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు తొలి సంతకం డిఎస్సీ నోటిఫికేషన్ సంతకం పెడతాను అన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 8 నెలలు అవుతున్న ఈ రోజుకు పట్టించుకోలేదు, ముందు ఎస్సీ వర్గీకరణ తర్వాత అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ ముగియగానే అన్నారు ఆ తర్వాత మార్చి నెల అన్నారు. ఇప్పుడు ఏప్రిల్ అంటున్నారు. ఇలా ఎంత కాలం డిఎస్సీ అభ్యర్థులను మోసం చేస్తారన్నారు. వెంటనే ఇవ్వక పోతే అభ్యర్థులు ఆందోళన పోరాటాలు చేయవలసి వస్తుందన్నారు ప్రభుత్వ సంస్థలలో (గ్రూప్స్, పోలీస్ కానిస్టేబుల్, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకుల పి.దేవ, వాసు శ్రీను, వెంకట్ తదితరులు డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఫర్టిలిటీ సెంటర్‌ను డిఎంహెచ్ఓ తనిఖీ



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని చీరాల ఏరియా వైద్యశాల రోడ్డులో ఉన్న స్థానిక డాక్టర్ ప్రీతి ఫర్టిలిటీ సెంటర్ ను డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ మంగళవారం పరిశీలించారు. ఈ సెంటర్లో (ఐవీఎఫ్) టెస్ట్ ట్యూబ్ బేబీ ద్వారా సంతనం లేని దంపతులకు సంతాన సాఫల్యం కొరకు వైద్య సేవలు అందజేయడం జరుగుతుంది. అక్కడ చికిత్స విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి ఫర్టిలిటీ సెంటర్‌ను డిఎంహెచ్వో, వారి బృందం విజిట్ చేసి పలు పరికరాలను పరిశీలించారు. అదే విధంగా ఆ సెంటర్ వైద్యురాలు డాక్టర్ ప్రీతి ఫర్టిలిటిసెంటర్ నిర్వహణకు సంబంధించి పలు పరికరాలు, వాటి పనితీరు వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని పలు హాస్పిటల్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, పెథాలజిస్ట్ డాక్టర్ ఎం.రాజేష్, రేడియాలజిస్ట్ డాక్టర్ పి.దినేష్ బాబు, సోషియాలజిస్ట్ రమేష్, ఎన్జీవో పి.ప్రసాదరావు, డిప్యూటీ డెమో బి.మరియమ్మ, హెచ్ఈఆర్ అరుణ పాల్గొన్నారు.

## కందులను కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు పండించిన కందులను దళారులకు అమ్ముకో కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులకు వ్యవసాయ అధికారి ఎండి. ఫరూక్ తెలిపారు. మండలంలోని పోలవరం, ముండ్లమూరు గ్రామాల్లో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకో వాలని, విశిష్ట సంఖ్య నమోదు చేయించుకుని నేరుగా ప్రభుత్వం అందజేసే సబ్సిడీ పథకాలు పొందాలని కోరారు. ప్రభుత్వం అందజేసే యాంత్రికరణ పనిముట్ల కొరకు అర్హులైన రైతులు రైతు సేవా కేంద్రాలలో వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వి.శ్రీకీర్తి గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రదీప్, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో అభివృద్ధికి తోడ్పడుదాం: ఎంపిపి అమూల్య



కొమరోలు, మేజర్‌న్యూస్: సమిష్టి కృషితో మండల అభివృద్ధికి అందరం కలిసి తోడ్పడుదామని ఎంపీపీ కామూరి అమూల్య మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి అన్ని శాఖల అధికారుల నుండి ఏర్పాటు చేసిన ప్రగతి నివేదికను మండల అధ్యక్షురాలు, సభ్యులకు అందజేయగా, అనంతరం ఎంపీపీ అమూల్య శాఖల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న వేసవిలో ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికను ఏర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు ఏ బోర్లు మోటర్లు రిపేర్ వచ్చిన వెంటనే పరిష్కరించి నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటిపా రుదల, పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరి గింది. అలాగే కొమరోలు కేంద్రంలో మురికి కాలువలు శుభ్రపరచడం, ప్రధాన రహదారికి ఉన్న కనెక్టెడ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయటం,గుంతలు తొలగిం చటం లాంటి వాటిపై వెంటనే చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ప్రాముఖ్యంగా ఎస్బిఎన్ఆర్ఎం, ఎస్సీ హాస్టల్ ఉన్న వీధి సాయి హర్ష పాఠశాల ఉన్న వీధి అలాగే ఇస్లాం పేటకు వెళ్లే దారి అధికారులు చొరవ తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డాక్టర్లు చైతన్య దీపక్, రజిత భాను, వినోద్ కుమార్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డి బ్రహ్మయ్య, ఏఈలు శ్రీనివాసులు, వీరయ్య, శ్రీనివాస కుమార్, కృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి రాజశ్రీ, హార్టికల్చర్ అధికారి విష్ణుప్రియ, ఏపీఓ మహాలక్ష్మి, ఏపిఎం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## తితిదే కళ్యాణమండపం ఆధునీకరణ పనులు ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: భక్తులు, దాతల సహకారంతో మరమ్మతులు.. శింగరకొండ వద్ద గల తితిదే కళ్యాణమండపాన్ని దాతలు, భక్తుల సహకారంతో మరమ్మతులు పనులు చేపట్టారు. సోమవారం ఉదయం జరిగిన పూజా కార్యక్రమాలలో ప్రసన్నాంజనేయస్వామి ఆలయ సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు పాల్గొన్నారు. 2008లో నిర్మించిన ఈ కళ్యాణమండపం 2020లో ప్రారంభమైంది. ఇందులో పూర్తిస్థాయిలో వసతి సదుపాయాలు లేవు. దీన్ని దృష్టిలో ఉంచుకొన్న అధికారయంత్రాంగం చేపట్ట వలసిన కార్యక్రమాలను అంచనా వేశారు. 150 అడుగుల పొడవు, 35 అడుగుల వెడల్పు గల ఈ కళ్యాణ మండపానికి ఆధునిక వసతులు సమకూర్చనున్నారు. విద్యుద్దీకరణ, గ్రానైట్ రాళ్లతో బండపరుపు, ఆధునిక కిటికీలు, తలుపులు, అదునాతన ఎయిర్ కండిషన్ తో నూతన హంగులాలు కల్పించనున్నారు. ప్రైవేటు..కళ్యాణ మండపాలకు ధీటుగా తితిదే కళ్యాణ మండపాన్ని రూపుదిద్దనున్నట్లు సహాయ కమిషనర్ వెల్లడించారు. విశాలమైన భవనం అయినప్పటికీ సరైనవసతులు లేని కారణంగా వినియోగదారులు ఇబ్బంది పడుతున్నట్లు వెల్లడించారు. మే నెల 19వ తేదీ జరిగే కుంభాభిషేకం నాటికి కళ్యాణ మండపం పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిషనర్ తెలియజేశారు.

## వైయస్ జగన్‌ను కలసిన జిల్లా నేతలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఇటీవలే అక్రమ అరెస్ట్‌కి గురైన త్రిపురాంతకం ఎంపీపీ అభ్యర్థి ఆళ్ల ఆంజనేయ రెడ్డి సతీమణి సుబ్బమ్మ జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలిసి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి శారు. తన భర్తని అక్రమంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే పోలీస్ అరెస్ట్ చేసినట్టుగా తెలియజేశారు. వైస్ జగన్ అక్రమ అరెస్ట్‌లకి భయపడాల్సిన అవసరం లేదని పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్ని భరోసా కల్పించారు.

## నవోదయకు బోధిధర్మ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బోధిధర్మ పబ్లిక్ స్కూల్ నందు ఈ సంవత్సరమే ప్రారంభించిన నవోదయ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. రెక్కల ధాన్య శ్రీరెడ్డి, జంగా హవీష్ నందన్, మేడగం చైత్రిని రెడ్డి 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను నవోదయ పాఠశాల నందు ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరై అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి.రవీంద్ర, ప్రిన్సిపల్ టి.జ్యోతి, నవోదయ ట్రైనర్ గోపి, ఇతర ఉపాధ్యాయులు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు.

# కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

## టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాల లోని శివ సదనంలో కే.ఎస్.ఎస్. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు చేకూర్చడమే నా లక్ష్యం ఎరిక్షన్ బాబు కూటమి ప్రభుత్వంలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండల పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. కెఎస్-ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్‌కు పిలుపు నిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియ జేయడంతో పాటు పార్టీ బలోపేతా నికి సారధి కృషి చేస్తారని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సారథు లు ప్రజలకు వివరించాలని తెలి పారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో దోర్నాల మండల కుటుంబ సాధికారత సారథలను ఈ సంద ర్భంగా ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేసి ప్రజల్లో చైతన్యం నింపి జరగనున్న ప్రతి ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లి కార్జునరెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, కొప్పుల సుబ్బారెడ్డి, లాయర్ కాశయ్య, షేక్ మంజూరు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.



# అక్రమణలను తొలగించండి: శ్రీపతి ప్రకాశం

## కమిషనర్‌కు బండారు రామారావు శ్రీరామ నాట్యమండలి బృందం ఫిర్యాదు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక నెల్లూరు బస్టాండు నందు గల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణం ముందున్న కీర్తి శేషులు శ్రీ బండారు రామారావు విగ్రహం చుట్టుపక్కల అనేక అక్రమంగా షాపులు ఏర్పరచుకున్న షాపులు తొలగించాలని బండారు రామారావు శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుని కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బత్తల బాలయ్య రెండు సెంట్లు స్థలాన్ని శ్రీ బండారు రామారావు విగ్రహానికి కేటాయించారు. ఆ స్థలం ఇప్పుడు ఆక్రమణకు గురై షాపులు ఏర్పరచుకున్నారు అని వాటిని తొలగించాలని శ్రీపతి ప్రకాశం కమిషనర్‌ను కోరారు. దానికి వెంటనే కమిషనర్ స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారులను పంపించి వివరాలు సేకరించారు. షాపులులను అతి త్వరలో తొలగిస్తామని శ్రీపతికి హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో శ్రీరామ నాట్యమండలి జాయింట్ సెక్రెటరీ ఉలిచి బాబురావు, సెక్రటరీలు మల్లికార్జున్ రావు, మేడిద రవి శ్రీనాట్యమండలి ప్రధాన కార్యదర్శి యాదల రాజశేఖర్, కమిటీ సభ్యులు పాలేటి కోటి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాదర్బార్ : గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణ, మండల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బుధవారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయ వర్గాలు మంగళ వారం ప్రకటనలో తెలిపారు. దర్శి పట్టణం చౌటపాలెం రోడ్డులోని ఆర్ అండ్ బీ బంగ్లా ప్రాంగణంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలసి సమస్యలు వివరించవచ్చని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రతినిధులు సూచించారు. దర్శి పట్టణంతో పాటు దర్శి మండలం నుంచి ప్రజలు ప్రజా దర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కా రానికి కృషి చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మనస్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించే ప్రజా ధర్బార్‌ను ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

# చట్ట ప్రకారం న్యాయం చేస్తాం: సబ్ కలెక్టర్



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామ సచివా లయంలో అటవీ భూములపై గిరిజనులకు సాగుబడి హక్కు కలిగిం చుటకు అటవీశాఖ ఐటీడీఏ ఎస్టీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసి న సమావేశానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ పాల్గొన్నారు. గిరిజనుల విన్నపాలను, భూమి మీద సాగుబడి విధానాన్ని ఎప్పటినుంచి చేసుకుంటున్నారు, ఏమేమి పంటలు వేస్తారు. 2005 గిరిజన చట్టానికి ముందు నుంచే సాగుబడి చేస్తున్నారా, గిరిజన చట్టం వచ్చిన తర్వాత చేస్తున్నారఅని వివరాలు సేకరించి వారిచ్చిన సమాచారం మేరకు సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చి గిరిజనులను సాధ్యమైనంత వరకు చట్ట ప్రకారం న్యాయం చేస్తామని తెలిపారు. ఈసమావేశంలో అటవీ శాఖ, ఐటీడీఏ, ఎస్టీ కార్పొరేషన్ అధి కారులు, స్థానిక తహశీల్దార్ టి.శ్రీనివాసులు, గిరిజన సంఘ నాయకులు, వనసంరక్షణ సమితి కమిటీ సభ్యులు, సాగుబడి చేసుకుంటున్న గిరిజన కుటుంబాలు, ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన వెలుగొండ బ్రహ్మోత్సవాలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి(శ్రీవారు) బ్రహ్మోత్సవాలు మంగళవారం చక్ర తీర్థం, కుంభ ప్రోక్షణ, వసంతోత్సవం కార్యక్రమాలతో ముగిశాయి. ఈనెల 13 నుంచి ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామోత్సవం నిర్వహించారు. రాయబార మండపం వద్ద ఉన్న పుష్కరిణి వద్ద చక్ర స్నానాలను మంత్రోచ్ఛర్ణతో ప్రధాన అర్చకులు నంద్యాల ప్రసాదా చార్యులు, కొడవటి గంటి వెంకటరమణాచార్యులు నిర్వహించారు. మోత కాపులకు ఆలయం తరపున ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, కార్యనిర్వణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి లు సన్మానం నిర్వహించారు.

# సకాలంలో పన్నులు చెల్లించండి

## మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరిం చాలని మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య ప్రజలకు కోరారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పలు విష యాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 46, 25.03.2025న గల ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నులపై 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నుల బకాయిలపై విధించి ఉన్న వడ్డీ పై 50 శాతం వడ్డీని తీసి వేయడం జరిగిందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారులకు బకాయి ఉన్న మొత్తం ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి 31.03.2025 లోపు చెల్లించిన వారికి మాత్రమే 50 శాతం వడ్డీ మినహాయింపు వర్తిస్తుంది.

ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపుదారులు ఈనెల 31వ తేదీ లోపు మీ ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిల నుంచి చెల్లించి వడ్డీ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

# ఘనంగా ప్రత్తిపాటి బాలబ్రహ్మాచారి సంతాప సభ

## ఘన నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ నాయకులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్వర్గీయ ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి స్వర్గస్తులై నేటికీ 11 రోజులు అయింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విశ్వబ్రాహ్మణ నాయకులు హాజరై భాగ్యనగర్ 3వ లైన్‌లోని వారి స్వగృహం నందు ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ ప్రత్తి పాటి బాల బ్రహ్మాచారి విశ్వబ్రాహ్మణ సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భార్య శ్రీనివాస కుమారి కుమారులు ప్రత్తి పాటి కృష్ణ చైతన్య, కార్తీక్ కుమార్తె ప్రియాంక, విశ్వబ్రాహ్మణ నాయకులు మైకేబుల్ ఎండి కొండూరి విశ్వసేన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, వేల్పూరి రామారావు, పిఎస్ బాబు, గోనుగుంట బ్రహ్మేంద్రకుమార్, రవి నూతక్కి వెంకటేశ్వర్లు, ఆదిమూలం సుబ్బారావు, సుతారం శ్రీని వాసులు, విశ్వబ్రాహ్మణ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలసిన టీవీ రెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గానికి చెందిన యువ నాయకులు, వైకాపా సోషల్ మీడియా ప్రతినిధి టీవీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్కరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు.





## పాఠశాల అభివృద్ధిపై పట్టు విడువని నరేంద్ర వర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ విజ్ఞప్తి మేరకు బాపట్ల వేదికగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మెగా సమావేశంలో భాగంగా పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని సందర్శించి జూన్ లోగా పూర్తి చేసి కొత్త విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తామని 2 కోట్లు నిధులు విడుదలకు హామీ ఇచ్చారు సీఎం చంద్రబాబు. మొన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం అట్టు విడువని విక్రమార్కుడిలా విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తో పలుమార్లు చర్చించి నిధులు పురపాలక పాఠశాల కమిటీ ఖాతాలో జమ చేయించారు నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్లో తరగతి భవనాలను పరిశీలించి త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు వేగేశన నరేంద్ర వర్మ రాజు. సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగి రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ డి ఈ, జనసేన నాయకుడు కారుమూరి అంజినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని వినతి



దొనకొండ, మేజర్‌న్యూస్: పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు ఉన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శులు అందరు కలిసి ఇన్చార్జి ఎంపీడీవో ఆదం షఫీక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల సర్వేలు ఇంటి పన్నుల వసూళ్ళు పారిశుద్యం వీధిదీపాలు నీటిసరఫరా జనన మరణాల వివాహాల నమోదు సచివాలయ నిర్వహణ ఐవిఆర్ఎస్ కాల్స్, పిజిఆర్‌యస్ సాధారణ పరిపాలన మొదలైన పనుల ఒత్తిడితో మానసికంగా శారీరకంగా అనారోగ్యాలకు గురి అవుతున్నామని అన్నారు. పిజిఆర్‌యస్, ఇకెవైసి సర్వేను సంబంధిత కార్యాలయ ఉద్యోగులకు అప్పగించవలసినదిగా కోరారు.

## పురుగుమందు తాగి ఒకరి మృతి



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కొలభి మునిపాడు గ్రామస్తుడు అయిన దూదేకుల కాశయ్య(54) పురు గు మందు తాగి మృతి చెందా డు. వివరాల్లోకి వెళితే దూదేకుల కాశయ్య గత 5 రోజుల నుండి మద్యం సేవిస్తూ తన భార్య పిల్లలను మద్యం తాగుటకు డబ్బులు కావాలని భార్య పిల్లలును డబ్బులు కొరకు వేదిస్తుండగా ఈ విషయం గురించి భార్య పిల్లలును దూదేకుల కాశయ్యను గట్టిగా మందలించారని ఈ క్రమంలో తేదీ 24.3.25 మధ్యాహ్నం 3 గంటల సమయంలో దూదేకుల కాశయ్య తన ఇంటిలో ఉన్న డాక్ అనే పురుగుల మందు త్రాగి పడి పోగా దూదేకుల కాశయ్య భార్య పిల్లలు దూదేకుల కాశయ్యను ఆటోలో మార్కాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పగ ప్రథమ చికిత్స అనంతరం మెరుగుయనైన చికిత్స కొరకు ఒంగోలు లోని రిమ్స్ ఆసుపత్రి నందు చేర్పగా అచట చికిత్స పొందుతూ తేదీ ఈ నెల 24వ తేది రాత్రి 7.26 నిమిషాలకు ఆసుపత్రి నందు చనిపోయినాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు మారం వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎక్కడ నీటి కొరత రాకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. అలాగే మండలంలో రెవెన్యూ సమస్యలు భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు భూ సమస్యలపై చాలా ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రావడం జరిగింది. మండల తాసిల్దార్ ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని తెలిపారు. అలాగే జడ్పీటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గృహ నిర్మాణాలకు కోసం రెండో విడత డబ్బులు మంజూరు చేయడం జరిగినది. కానీ గృహ నిర్మాణ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లకుండా ప్రజలకు అవగాహన చేయకుండా నిర్లక్ష్య ధోరణిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు తీరు మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అలాగే వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దార హనుమంతరావు, తాసిల్దార్ సంజీవరావు, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నేడు ప్రజాదర్బార్



కొమరోలు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల సంజీవరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని ప్రజలందరు, తమకు నేటికీ పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చినట్లయితే, వాటి సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్లో అన్ని మండల శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో వీలైనంత మటుకు అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారని, ఇంకా సాంకేతిక సమస్యలతో పరిష్కరించాల్సినవి ఉంటే, వాటిని సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చి వెంటనే పరిష్కారం కొసమే కృషి చేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. మండల ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని, అలాగే అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో కార్యక్రమంలో హాజరుకావాలని తెలియజేశారు. ప్రజా దర్బార్ అనంతరం స్థానిక స్టేట్ బ్యాంక్ వీధిలో తమ గృహం వద్దనే రెండు గంటలకు కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలియజేశారు.

# వ్యవసాయ భూమిని పరిశీలించిన ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో కోవిలంపాడు రెవెన్యూ పరిధిలోని శిలంవారిపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన మామిడాల కిషోర్ అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమిని కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి స్థానిక తహశీల్దార్ డి.మంజునాధరెడ్డితో కలిసి పరిశీలించారు. కోవిలంపాడు రెవెన్యూ శిలంవారిపల్లెలో సర్వేనెంబర్ 149/1 నందు ఏ1.11సెంట్లు గల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిమార్పు(కన్వర్షన్)కొరకు మామిడాల కిషోర్ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోగా మంగళవారం ఆర్డీఓ స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి భూమి స్థితిగతులు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అనువంశికంగా ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి కన్వర్షన్ భూమి మార్పు కోసం ఇతర పనులకు ఉపయోగించుకునుటకు రెవెన్యూ అనుమతులు తప్పనిసరి అని అందుకు కావలసిన సంబంధిత పత్రాలు అనుమతులు తీసుకుని దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి భూమి మార్పు(కన్వర్షన్)కు రెవెన్యూ తరపున అనుమతి మంజూరు చేస్తామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, వీఆర్వోలు తిరపతయ్య, రఫీ, సచివాలయ సర్వేయర్ జీవిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్‌డే వేడుకలు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కళాశాలలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్, సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి అధ్యక్షన జరిగింది. గూడూరు .ఎరిక్షన్ బాబు. మాట్లాడుతూ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి సత్ప్రవర్తనతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఘనమైన కీర్తిని ఈ కళాశాలకు అందించారని మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ కళాశాలగా పేరు నిలబెట్టారని కొనియాడారు. పూర్వ విద్యార్థులలాగానే ఈ బ్యాచ్ విద్యార్థులు కూడా సమయాన్ని సక్రమంగా సద్వినియోగపరచుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ చిత్తూరి హరిక, బట్టు విద్యాసంస్థల అధినేత బట్టు రమణారెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, లాయర్ కాశయ్య, దొడ్డ శేషాద్రి, దేవయ్య, వెచ్చ హరిగోపాల్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా దర్బార్

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: నేడు ఉదయం 10గంటకు పెద్దారవీడు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వద్ద యర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి పెద్దారవీడు మండలంలోని అన్ని శాఖల అధికారులు విచ్చేయుచున్నారు. పెద్దారవీడు మండలంలో వుండే 19 గ్రామ పంచాయతీల ప్రజలు అందరూ విచ్చేసి తమ తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి తగిన పరిష్కారం పొందగలరన్నారు.



## నూతన పంచాంగ గ్రంథాన్ని ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రీవిశ్వావసునామ సంవత్సర పంచాంగ గ్రంధాన్ని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు వాస్తవ్యులు వాస్తు సామ్రాట్, జ్యోతిష వాస్తు సేవారత్న,యునెస్కో వాస్తు పండిట్ బిరుదాంకితులు, ఓంకార విశ్వశక్తి పుణ్యక్షేత్ర అస్థాన పండితులు,దైవజ్ఞ సార్వభౌమ బ్రహ్మశ్రీ వంగర చలమయ్య చే పరిగణితము చేయబడి,ముద్రించిన శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పంచాంగ గ్రంధాన్ని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా మంగళవారం,చలమయ్య సిద్ధాంతి ఆవిష్కరింపజేయించారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం చలమయ్య సిద్ధాంతి పంచాంగ గ్రంధాలను రచించి భక్తులకు,పలు దేవాలయాలలో, పంచాంగ శ్రవణం వినిపించి అందించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళ తాడిపర్తి విజయ నాగలక్ష్మి,వంగర సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ప్లాస్టిక్ బాబుల్స్ కు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, ఆకుల ప్రసాద్, బీజేపీ నాయకులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హాస్పిటల్‌కు ప్రతి రోజు కొన్ని వందల మంది ప్రజలు వైద్యము కోసం వస్తుంటారు వారు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రము ఏర్పాటు చాలా ఆనందదాయకము, అంతే కాకుండా సమాజ సేవకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరడం జరిగింది.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాను ఆదిలక్ష్మి తాళ్లూరు గ్రంథాల య శాఖను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు అన్నిటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెంబర్ షిప్ లు పెంచాలని సెస్ వసూలు చేయడానికి కృషి చేయాలని గ్రంథాలయ పాలకురాలు విజయలక్ష్మి సూచించారు.

## నెలాఖరు వరకు సాగర్ జలాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: మార్చి నెలాఖరు వరకు సాగునీరు అందించనున్నట్లు ఎన్ఎస్పి ఈ ఈ సిహెచ్ ఎస్ వి సతీష్ అన్నారు. ఈ ఈ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అద్దంకి, సంతమాగులూరు, కొమ్మాలపాడు డిసి చైర్మన్లు బండారుపల్లి శ్రీనివాసరావు, కె శ్రీను, కె యల్లమంద సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సాగర్ నీటిసరఫరా, జరగవలసిన మరమత్తు పనులు గురించి చర్చించారు. మార్చి నెలాఖరు వరకు సాగర్ నీరు సరఫరా అవుతుందని, అనంతరం వివిధ విభాగాల వారీగా మరమ్మతు పనులు చేపట్టాలని డీసీ చైర్మన్లకు ఈ ఈ సూచించారు.



## రెవెన్యూ, అటవీ అధికారుల జాయింట్ సర్వే

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలో తుమ్మకుంట రెవెన్యూ పరిధిలో మంగళవారం మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, కనిగిరి అటవీ ప్రాంతీయ అధికారి టి.ఉమామహేశ్వరరెడ్డి అధ్వర్యంలో రెవెన్యూ, అటవీ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. గతంలో తుమ్మకుంట గ్రామానికి చెందిన పలువురు రెవెన్యూలోని 221, 223, 224 తదితర పలు సర్వే నెంబర్లకు సంబంధించిన భూములను సాగర్ సిమెంట్ ప్రతినిధులకు విక్రయించగా అటవీభూమి కొంతమేర ఉన్నట్లు అటవీశాఖ అధికారులు తెలపడంతో ఇటీవల సాగర్ సిమెంట్ వారు తమభూములకు సర్వే నిర్వహించి హద్దులు చూపించాలని రెవెన్యూ వారికి దరఖాస్తు చేసుకోవడంతో రెవెన్యూ అటవీ అధికారులు రికార్డులు పరిశీలించి జాయింట్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి,ఫారెస్టు రేంజ్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, వీఆర్వో మాలకొండయ్య, సర్వేయర్ గురుప్రసాద్, రెవెన్యూ, అటవీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నవోదయలో సీట్లు సాధించిన శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు





ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని శ్రీసాయి ఉన్నత పాఠశాలకు చెందిన దార్ల దీక్షిత్, పాపనబోయిన బాల మురళీధర్ అనే విద్యార్థులు నవోదయ ఫలితాల్లో ప్రతిభ చూపి విజయం సాధించారని కరస్పాండెంట్ కె.శేషమ్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సరంలో 10మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారని, ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందని, నవోదయలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ యల్.మౌనిక, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ పంచాయతీలో పనులు చేయకుండా నిధుల దుర్వినియోగం చేశారని ఇటీవల దొనకొండ గ్రామానికి చెందిన కొంత మంది పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు మంగళవారం కనిగిరి డివిఎల్‌పిఓ ఎన్వీల్ హన్మంతరావు విచారించటానికి వచ్చానని తెలిపారు. కొన్ని బిల్లులు పరిశీలించి రికార్డులు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. పంచాయతీ పాలనపై కార్యదర్శికే బాధ్యత ఉంటుందన్నారు.



# నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి




దొనకొండ, మేజర్‌న్యూస్: వేసవి మొదలైందని నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వైస్ ఎంపీపీ మెట్ట కోటిరెడ్డి అన్నారు. దొనకొండలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోరి గొర్ల ఉషా మురళి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. కొచ్చర్లకోట పంచాయతీలో గత 15 రోజుల నుంచి సాగర్ నీరు సరఫరా కావడం లేదని ట్యాంకర్ల నీరు సరిపోవడం లేదని వైస్ ఎంపీపీ సమావేశంలో తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆర్ డబ్ల్యు ఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి పైపుల లైన్లకు లీకులు ఉండటంతో మరమ్మత్తులు చేస్తున్నామని రెండు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయించి నీరు సరఫరా చేస్తామని తెలిపారు. అవసరమైతే ట్యాంకర్‌ను పెంచుతామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రుద్రసంద్రం సర్పంచ్ వేగినాటి వెంకట రామయ్య రుద్రసముద్రం నుంచి మల్లంపేట జడ్పీ పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు ఆరు కిలో మీటర్లు వెళ్లి చదువుకుంటున్నారని గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను జడ్పీ పాఠశాలగా మార్చాలని కోరారు. ఎంపీపీ బోరి గొర్ల ఉషా మురళి మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలు పరిష్కరించేందుకు అధికారులు పనిచేయాలన్నారు. ఈ వేసవిలో ఎక్కడ మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఆదాం షఫీ, జడ్పిటిసి సుధాకర్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ, అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రత్యేక ఇఫ్తార్ విందు

### ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి పేర్కొన్నారు. చీమకుర్తి పట్టణం లోనీ నెహ్రు నగర్ లోని మసీదు నందు ముస్లిమ్ సోదరులు ఆధ్వర్యంలో "ఇఫ్తార్ విందు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్.మారం వెంకారెడ్డి సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆ అల్లాన్‌ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు డాక్టర్. మారం వెంకారెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో షేక్ లతీఫ్ (ప్రెసిడెంట్), షేక్ అహ్మద్‌జానీ (సెక్రటరీ) షేక్ మాస్తాన్ (ట్రెజరర్) నాయకులు పోకూరి రామకృష్ణ రెడ్డి,బడే దశరథ రామిరెడ్డి, ముస్లిమ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్‌తో మహిళలకు భద్రత : సిఐ ఖాజావలి




కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలు ఆపద సమయాలలో రక్షణ కల్పించడానికి శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని సీఐ షేక్ ఖాజావలి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంఎన్‌ఎం కళాశాలలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శక్తియాప్‌పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ కాజావలి మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు బాలికలు తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని మహిళలు సైతం చైతన్యం కావాలని సూచించారు. ఫోన్లో నిక్షిప్తం చేయించి ఆపదలో ఉన్న సమయంలో ఉపయోగించే విధంగా పోలీస్‌శాఖ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎస్ఓఎస్ బటన్ నొక్కడం ఫోన్లు గట్టిగా అటు ఇటు కదపడం ద్వారా ఆపదలో ఉన్న మహిళ యొక్క లోకేషన్ సంబంధిత శక్తి కాల్ సెంటర్ కు చేరవేయబడి తదుపరి సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరోజిని, అంగన్వాడీ సూపర్వైజర్లు షేక్ జరీనా, ఎంవిఎస్ పార్వతి, జివిఎన్ మల్లీశ్వరి, ఎ.ధనలక్ష్మి, స్వయంకృషి సేవా సంస్థ ప్రతినిధులు చింతలపూడి వాసు, చెరుకూరి నరసింహారావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన ప్రముఖ వైద్యులు, మాజీ సర్పంచ్, రాష్ట్రపుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ స్వర్ణ గీతను మంగళవారం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే అందించి శుభా కాంక్షలు తెలియజేశారు. స్వర్ణ గీతకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో షిరిడి సాయిబాబా సేవా కమిటీ సభ్యులు, విశ్వనాధపురం సీతా రామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణ ధర్మకర్త, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మండల కార్యదర్శి సయ్యద్ బాషా, షేక్ రఫీ, మహబూబ్ బాషా తదితరులు ఉన్నారు.



## కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కంది పండించిన రైతులకు ప్రభుత్వం మండలంలోని పెదగోగులపల్లె రైతుసేవాకేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని పెదరాజుపాలెం, చింతపూడు రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కందులను ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.7550ల చొప్పున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పప్పుశనగకు క్వింటాలుకు రూ.5460లు ప్రభుత్వం మద్దతుదర ప్రకటించినట్లు రైతులు కోరితే మండలంలో పప్పుశనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని రైతులు కందులు, పప్పుశనగ పంటలకు ఈపంట నమోదు ఉండాలని ఏవో తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీపై వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు ఇస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయసిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల నుంచి నిధి సేకరణ



చీమకుర్తి,మేజర్‌న్యూస్: క్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని క్యూబాకి సంఘీభావంగా కార్మిక వర్గం నిలవాలని సిఐటియు పిలుపులో భాగంగా గ్రానైట్ కార్మికులు వద్ద సంఘీభావం నిధి సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కోరోనా సమయంలో ప్రపంచ దేశాలకు డాక్టర్ను పంపి మానవత్వాన్ని చాటుకున్న క్యూబా దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం ఆంక్షలు పెట్టి ఆదేశాన్ని ఆర్థికంగా దెబ్బతీయటానికి ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు వీరాంజనేయులు గ్రానైట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నారి మోహన లాస్య శ్రీ జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్: చీమలమర్రి గోపికృష్ణ, కల్పనాల కుమార్తె చీమలమర్రి మోహన లాస్య శ్రీ జన్మదిన వేడుకలు మంగళవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన లాస్య శ్రీ కుటుంబ సభ్యుల సమక్షంలో జన్మదిన కేకును కట్ చేశారు. నిండు నూరేళ్లు, వేయి కాంతుల చిరునవ్వులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తల్లిదండ్రులతో పాటు, అన్న కృష్ణ లిఖిత్ ఆకాంక్షించారు. అలాగే కుటుంబ సభ్యులు, స్నేహితులు చరవాణి ద్వారా చిన్నారి మోహన లాస్య శ్రీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.



# హోంమంత్రి అనితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బత్తుల



పొదిలి, మేజర్ న్యూస్ : రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకల్లో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్ యాదవ్ పాల్గొని బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. నిండు నూరేళ్ళు, కోటి కాంతుల చిరునవ్వులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# గురుకులాల్లో అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టండి : సుజన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా గురుకుల పాఠశాలలలో జరిగే అవినీతిపై, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై మంగళవారం గురుకులాల జాయింట్ సెక్రటరీ రాజ్యలక్ష్మి నేతృత్వంలో ప్రకాశం జిల్లాలో గురుకులాల కో ఆర్డినేటర్ కార్యాలయంలో ఆమె పర్యటించింది. దీంతో నమ్మలేని నిజాలు వెలుగులోకి వచ్చాయి. విచారణ అధికారిగా వచ్చిన గురుకులాల సెక్రటరీ రాజ్యలక్ష్మిని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగతో పాటుగా ప్రతినిధుల బృందం ఆమెను కలిసి, గురుకులాల్లో జరిగే అవినీతిని పూసగుచ్చినట్టు వివరించారు. గురుకుల పాఠశాలల్లో ఇకపై ఎటువంటి అవకతవకులు జరగకుండా చూస్తామని తెలియజేశారు. కార్యాలయంలో గురుకులాల్లో పనిచేసే ఉద్యోగుల వివరాలను రాజ్యలక్ష్మి సేకరించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అవినీతి జరిగినట్లు తెలిస్తే, తప్పనిసరిగా చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుజన్ మాదిగతో పాటుగా ఎం ఎస్ పి ఎస్ నాయకులు కొలకలూరి విజయ్ కుమార్, పత్రా బంగారం, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పాట్నాలో 'యంగ్ ఇండియా కే బోల్-సీజన్'లో విజేష్ రాజ్ ప్రసంగం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 23వ తేదీన జాతీయ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో బీహార్ రాష్ట్రం పాట్నా నగరంలోని సదాకథ్ ఆశ్రమంలో జరిగిన 'యంగ్ ఇండియా కే బోల్-సీజన్ 5' జాతీయ కార్యక్రమంలో సంతనూతల పాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 'నౌకరీ దొ, నషా నహి'' ఉద్యోగాలు ఇవ్వండి, మత్తు వద్దు. ఈ అంశం మీద ఆంగ్ల భాష డిబేట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ తరపున పాలపర్తి విజేష్ రాజ్ ప్రాతినిధ్యం వహించారు. 2014వ సంవత్సరం నుండి బీజేపీ మోడీ ప్రభుత్వం ఏ విధంగా దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలను తమ చేతకాని విధానాలు అయిన జీఎస్టీ, నోట్ల రద్దు కార్యక్రమం ద్వారా ఇబ్బంది పెట్టాయి, అనేక పరిశ్రమల మూత పడడానికి ఎలా కారణం అయ్యాయో వివరించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అనేక రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మీడియా సెల్ ఛైర్మన్ పవన్ ఖేరా, ఏఐసీసీ సోషల్ మీడియా ఛైర్మన్ సుప్రియ షిహ్నేట్, ఏఐసీసీ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీ కృష్ణ అల్లవారు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్, ఐఎన్‌సి నేషనల్ కోఆర్డినేటర్ భవ్య నరసింహ మూర్తి, ప్రముఖ విలేకరులు స్వయం ప్రకాష్, సనా ఫహీం, నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

# క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి అంతం: డాక్టర్ సుందర్‌ప్రసాద్






ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రమం తప్పకుండా మందులు వాడకం వలన క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతోందని కరవాది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుందర్ ప్రసాద్ తెలియజేశారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని ఆసుపత్రితో పాటు ఆయా పరిధిలోని వైద్య సిబ్బంది నిర్వహించారు. క్షయ వ్యాధి ఎలా వస్తుంది, వాటి నివారణ చర్యలను తెలియజేశారు. శరీర బరువు, జ్వరం, దగ్గు ఉంటే తప్పని సరిగా క్షయవ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

ఇప్పుడున్న టెక్నాలజీతో వచ్చిన పరీక్షను వలేటివారిపాలెం, ఉలిచి గ్రామంలో నిర్వహించడం జరిగింది. క్షయవ్యాది, గ్రస్తులకు సూచనలు, అవగాహ కల్పించాము.

### దాతల సహకారం మరువలేనిది...

కరవాది ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారం మరువులేనిదని డా. సుందర్ ప్రసాద్ తెలియజేశారు. యుఎస్‌ఏలో ఉండే నా చిన్ననాటి స్నేహితుడు ఈశ్వర్ ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వామి అవుతూ రూ 25 వేలు పంపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలో మీటింగ్ పెట్టుకునేందుకు ఆ డబ్బులతో ఫ్లోరింగ్ చేయించుకున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో పెద్ద నల్లూరి వెంకటరావు రూ.12వేలు విలువ కల్గిన కుర్చీలను ఆసుపత్రికి బహుకరించారని, ఇరువురి దాతలకు డా. సుందర్ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

## చెన్నకేశవస్వామి ఆలయంలో జనసేన బృందం పూజలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: టీం రామ్ చరణ్ ఒంగోలు సభ్యులు కళ్యాణ్ ముత్యాల, అయినా బత్తిని రాహుల్ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులోని చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కూటమి పక్ష నాయకుల సమక్షంలో మొదటి రోజు చెన్నకేశ స్వామి ఆలయము నందు, ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు చనపతి రాంబాబు మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రానున్న రోజుల్లో మంచి చిత్రాలు చేసి కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని, అన్నయ్య మెగాస్టార్ చూపిన సేవా మార్గంలో బాబాయ్ పవన్ కళ్యాణ్ వేసిన బాటలో నడిచి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పప్పు శ్రీను, జనసేన నాయకులు కుర్ర ప్రసాద్, ఒంగోలు నగర కార్యదర్శి ఆకుపాటి ఉష, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి ,38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 3వ డివిజన్ అధ్యక్షులు షేక్ ముంతాజ్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 16వ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శీను, టిడిపి 25వ డివిజన్ అధ్యక్షులు అజయ్ పుల వర్తి, నాయకులు చారి, జనసేన నాయకులు తాడి దానమూర్తి, తాళ్లూరి సాయి కుమారి, అవినాష్ పర్చూరి, ఆనంద్ నాయుడు కత్తుల, సాయి, గణేష్ బెజవాడ, మని, శివ తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్‌లో ప్రసవం, తల్లీబిడ్డ క్షేమం

దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా నూజెండ్ల మండలంలో ఓ మహిళ దర్శి 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. చింతలచెరువు యస్సి కాలనీకి చెందిన సుమతి అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108కి సమాచారం అందించారు. వెంటనే వారి నివాసానికి చేరుకున్న ఈఎంటి యోహాను, పైలట్ నరేష్ బాబు సుమతికివైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఆమెకు నొప్పులు అధికంగా వస్తున్న నేపద్యంలో వెంటనే కాన్పు చేయాలని వారి కుటుంబసభ్యులకు తెలియజేశారు. కుటుంబసభ్యుల అంగీకారం మేరకు సిబ్బంది 108వాహనంలో కాన్పు చేశారు. సుమతి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. దీంతో సుమతి కుటుంబసభ్యులు 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారిని వైద్య పరీక్షల నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు.

# విభిన్న మతాల మహిళలకు ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, విభిన్న వర్గాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించేందుకు జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జేఐహెచ్) మహిళా విభాగం ఆధ్వర్యంలో గిద్దలూరులో వివిధ మతాల మహిళల కోసం ప్రత్యేక ఇఫ్తార్ విందు నిర్వహించారు. అన్ని మతాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని మతసహిష్ణుతకు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త జనాబ్ ఖదీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని గిద్దలూరు జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ మహిళా విభాగం బాధ్యులు, ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం నిర్వాహకురాలు ముంతాజ్ బేగం షేక్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం నిర్వహించడంలో సహాయ పడిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## నల్లగుంట్ల, గూడెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, నల్లగుంట్ల గూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన జొన్న, టమోట, కోత కోసిన జొన్న పంటలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జొన్న, కంది, మినుము, శనగ పంటలను ప్రభుత్వ మద్దతు ధరలకు ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసున్నట్లు తెలిపారు. పంటలను అమ్మదలచిన రైతులు సీఎంఎ పీపీలో రైతు సేవకేంద్ర నందు నమోదు చేసుకొని కొనుగోలు కేంద్రం నందు అమ్ముకోవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే రైతు విశిష్ట నమోదు కూడా ప్రతి రైతు నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకలైన పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్రి కరణ, ఇన్పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంటరుణాలు, పంటల భీమా పథకలు వర్తిస్తాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీ.ఎన్.ఎఫ్. సిబ్బంది, సిడబ్ల్యూఎస్ ఎన్జీవో సిబ్బంది బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం




మార్కాపురం, మేజర్‌న్యూస్: క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంచుకొని అంతం చేసేందుకు అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం జిల్లా వైద్యశాల టీబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గోవిందరాజు అన్నారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో నెహ్రూయువకేంద్ర మై భారత్ మరియు దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రతినిది శ్రీధర సాయి సుబ్బారావు ఆధ్వర్యంలో టీబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీబి యూనిట్ సూపర్వైజర్ గోవిందరాజు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల టిపిఓ పవన్ కుమార్, జువాలజి విభాగాదిపతి డాక్టర్ పీఆర్కే ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పిలో ఎన్నికల సమావేశం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి అధ్యక్షతన ఎన్నికల సమావేశం జరిగినది. పుల్లలచెరువు త్రిపురాంతకం మార్కాపురం ఎర్రగొండపాలెం మండలాల రిటర్నింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఎన్నికల సిబ్బందితో ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్నికలకు సంబంధించిన సూచనలు ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. ఈనెల 27వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షులు పోస్టకు ఎన్నిక త్రిపురాంతకం అధ్యక్షులు పోస్టుకు ఎన్నిక ఎర్రగొండపాలెం మండలం సభ్యుని ఎన్నిక పుల్లలచెరువు మండల ఉపాధ్యక్షుడు పోస్ట్ కు ఎన్నికల సందర్భంగా మంగళవారం మీటింగ్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఈ నాలుగు మండలాల రిటర్నింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# ఆహార ఉత్పత్తుల విక్రయాల ధరలపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకై ప్రత్యేక అతిథి ఉపన్యాసాలు,విద్యార్థి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యార్థుల అవగాహనకి ముగ్గురు విశిష్ట వ్యక్తులచే అతిథి ఉపన్యాసాల కార్యక్రమం చేయబడింది. ఈ కార్యక్రమంలో తొలుత ఏ.పి.ఈ.డి.ఏ., బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి విద్యార్థులకు తమ సంస్థ నిర్వహించు వ్యవసాయ ఉత్పత్తుల గురించి, ఎగుమతిదారులకు కల్పించే రుణ సదుపాయం గురించి వివరించగా, గుంటూరు మార్కెటింగ్ కు సంబంధించిన రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వివిధ మార్కెటింగ్ అంశాల గురించి, ఆంధ్ర ప్రదేశ్ మార్కెటింగ్ విభాగం గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. తదుపరి భారత ఆహార సంస్థ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ డా.రామ్ ప్రసాద్ ఆపత్కాలంలో వ్యవసాయదారులను ఆదుకొనుటకు తమ సంస్థ సదా అందుబాటులో ఉంటుందని, ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణలో తమ సంస్థ చేపడుతున్న గణనీయమైన పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. యస్.హైమ జ్యోతి, డా. కె. యస్.ఆర్.పాల్, డా. కె.సుశీల, డా. బి.అపర్ణ, డా. వి.సీతా రాంబాబు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: నేటి ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం ఎక్కువైందని, అవసరానికి మించి వాడితే దుష్పరిణామాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుందని మృత్తికా శాస్త్ర ఆచార్యులు డా.యం.లత అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి.ఎస్.టి. సబ్ ప్లాన్ సహకారంతో మృత్తికా శాస్త్ర విభాగం సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేల సూక్ష్మజీవులు, భూసార పరీక్ష, సేంద్రియ ఎరువులు, వాన పాముల ఎరువులు, వేప పిట్టు, పశువుల ఎరువుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సమగ్ర పోషక యాజమాన్యంలో కలిగివున్న ముఖ్యమైన ఐదు పద్ధతుల గురించి వివరించారు. ఆర్థిక శాస్త్ర విభాగ ఆచార్యులు డా.కె.సుశీల హరిత విప్లమం తర్వాత పెరిగిన హైబ్రిడ్ వెరైటీల వాడకం గురించి గుర్తు చేయడమేకాక సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా పర్యావరణాన్ని, నేల సారవంతాన్ని కాపాడుకునే విధానాన్ని వివరించారు. వర్మీ కంపోస్టు వలన భూమికి కలిగే ప్రయోజనాలను రైతులకు డా. హేమ వివరించారు. నేల ఆరోగ్యంలో పోషకాల యొక్క పాత్ర గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించబడిన ఈ శిక్షణ కార్యక్రమంలో రేటూరు, కాకుమాను, మూలపాలెం గ్రామాల నుంచి 37 మంది ఎస్సీ, ఎస్టీ రైతులు, వానపాముల తయారీ విభాగముకు చెందిన ఈ.ఎల్.పి. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై విద్యార్థినులకు విస్తృత అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: శక్తి యాప్ మగువలకు అండగా రక్షణగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి మహిళ విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్ ఫోన్ లలో శక్తీ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలిసిందిగా సూచించారు. ఆపద సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేస్తే రక్షణ కల్పించేందుకు పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రయాణ సమయాలలో మహిళలు యాప్ ను వినియోగించి వారు వెళ్ళవలసిన ప్రదేశం కు సంబందించిన వివరాలు నమోదు చేస్తే మీ లొకేషన్ ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. మీరు వెళ్ళవలసిన మార్గం కాకుండా వేరే మార్గంలోకి వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం చేరుతుందని, వెంటనే వారు మీరు ఉన్న ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు.

# మహిళలకు అండగా శక్తి యాప్




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత, శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్ఐ హరి బాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతు ందని తెలిపారు. ప్రతి మహిళ విద్యార్థులు, బాలికలు వారి మొబైల్ ఫోన్‌లలో శక్తీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవా లిసిందిగా సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## తాండ్రకు అభినందనలు తెలిపిన నామన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన మాజీ సైనిక సంక్షేమ సంఘం ఎన్నికల్లో బాపట్ల జిల్లా మాజీ సైనిక్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర వెంకట సాంబ శివరావు అఖండ విజయంతో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నామన శివన్నారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నాటుసారాపై అవగాహన



దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నాటు సారాపై అవగాహన సదస్సుకు అసిస్టెంట్ కమిషనర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. నవోదయం 2.0లో భాగంగా వ్యాపారులతో ప్రత్యేక చర్చలు నిర్వహించారు. దాసరి బాలయ్య (ఏఈఎస్ మార్కాపూర్), జనార్ధనరావు (ఏఈఎస్ ఒంగోలు), వెంకటరెడ్డి (సర్కిల్ ఇన్స్పెక్టర్), శ్రీకాంత్ (ఎస్ఐ), ఎసీబీ సిబ్బంది పాల్గొని, నాటు సారా ప్రభావాలు, చట్టపరమైన చర్యలు వివరించారు.

## వృద్ధురాలి కంటి ఆపరేషన్‌కు శివం ఫౌండేషన్ ఆర్థిక సాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కంటి చూపు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్న ఓ పేద వృద్ధురాలికి శివం ఫౌండేషన్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారని నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ఒంగోలు సంతపేటలో నిశివం శరణాలయం నందు ఉంటున్న వృద్ధురాలు పాశం హనుమాయమ్మ కంటి ఆపరేషన్‌కు శివం పౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో 25వేల రూపాయలు ఆర్థిక సహాయం నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవత్వం చాటిన శ్రీహరికి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వా హకులు శ్రీనివాసరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల విజయ దుందుభి

టంగుటూరు, మేజర్‌న్యూస్: నవోదయ ప్రవేశ పరీక్ష 2025 సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి ప్రవేశ పరీక్షలలో శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ప్రవేశ పరీక్షలో విజయం సాధించిన వారిలో యం.నిహారిక, సిహెచ్, వివేక్, ఓ.ప్రవీణ్, ఎన్‌వి, ఆర్తిక్ విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సంపాదించిన విద్యార్థులను శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ వివి రమణ, ప్రధానోపాధ్యాయురాలు యన్.వెంకాయమ్మ, అకడమిక్ డైరెక్టర్ రాజసింహ అభినందించారు. అలాగే ప్రతి సంవత్సరం తమ హైస్కూలు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో వరుస విజయాలు పొందుకోవటం సంతోషంగా ఉందని తెలిపారు.